జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శనివారం | 21 | జూన్ | 2025 | పేజీలు: 10

### వీరశైవ కళ్యాణ మండపాన్ని
## పరిశీలించిన ప్రభుత్వ చీఫ్ విప్
రూ.20 లక్షల సహాయం అందించేందుకు కృషి చేస్తాం
టీజీ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి
2





## నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చడమే
# ప్రభుత్వ లక్ష్యం
### స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**మోమిన్ పేట్, జూన్20 (ప్రజా జ్యోతి):** సంక్షేమ పథకాలను మీ గడప దగ్గర తీసుకువచ్చే బాధ్యత నాదని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ హామీ ఇచ్చారు. శుక్రవారం మోమిన్ పేట్ మండలానికిసంబంధించిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇందులో భాగంగా మండలానికి చెందిన 312 మంది కిఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, 27 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా సభాపతి ప్రసాద్ కుమారు మాట్లాడుతూపేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేస్తానని తెలిపారు. దేశంలో పేదల కోసం కూడు, గుడ్డ, నీడ కల్పించాలనే లక్ష్యంతో నాటి ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంది దేశ ప్రజలకు ఎంతో సేవ ..మిగతా 2లో

### రైతుల ఖాతాలలో వానాకాలం పంట పెట్టుబడి
# నిధులు జమ
### రైతు భరోసాతో అన్నదాతకు ఆదెరువు కల్పించిన ప్రభుత్వం
### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 20(ప్రజా జ్యోతి):** వ్యవసాయాన్ని పండుగలా మారుస్తూ, రైతులకు బాసటగా నిలవాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన వికారాబాద్ జిల్లాలోని అందరు రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తోందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. వానాకాలం – 2025 సీజన్ కు సంబందించి పంట పెట్టుబడి సాయం క్రింద జిల్లాలో 3,18,462 మంది రైతులకు గాను రూ. 384.4 కోట్ల నిధులు రావాల్సి ఉండగా నేటి వరకు 2,48,031 మంది ..మిగతా 2లో

### కష్టపడి చదివితే ఉన్నతస్థాయికి
# చేరుకోగలుగుతారు
### ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



**సికింద్రాబాద్ /కంటోన్మెంట్ జోన్ 20 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదవాలని.. అప్పుడే ఉన్నతస్థాయికి చేరుకోగలుగుతారని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం నల్లగుట్టలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 26 లక్షల రూపాయల వ్యయంతో పూర్వవిద్యార్థి స్వర్ణలత జ్ఞాపకార్థం ఆమె భర్త నంద కుమార్ నిర్మించిన నూతన తరగతి గదిని ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా విద్యార్థులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థుల సమస్యలను అడిగి ..మిగతా 2లో

## వీరశైవ కళ్యాణ మండపాన్ని పరిశీలించిన ప్రభుత్వ చీఫ్ విప్

### రూ.20 లక్షల సహాయం అందించేందుకు కృషి చేస్తాం

### టీజీ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి



**తాండూర్ జూన్ 20 ప్రజా జ్యోతి:** తాండూర్ పట్టణ శివారులోని వీరశైవ సమాజం కళ్యాణమండపంలో ఇటీవలే అగ్నిప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, టిపిసిసి ప్రచార కమిటీ సభ్యుడు కరణం పురుషోత్తం రావు, సీనియర్ నాయకుడు డాక్టర్ సంపత్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వీరశైవ సమాజం గౌరవ అధ్యక్షుడు వాలి శాంతు కుమార్, అధ్యక్షుడు ఆర్ బస్వరాజ్, ప్రధాన కార్యదర్శి రవికుమార్ లతో కళ్యాణమండపంలో జరిగిన అగ్ని ప్రమాదం పై ఆరా తీశారు. అలాగే ప్రమాద స్థలాన్ని అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఇలాంటి ఘటన జరగడం బాధాకరమని జరిగిన నష్టంపై మరల జ్ఞాపకం చేసుకోవడం ఇబ్బందికరంగా అనిపిస్తుందన్నారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు సమాజం అభివృద్ధి కోసం అన్ని రకాల సహకరించాలని గుర్తు చేశారు. సీసీ రోడ్లు , విద్యార్థులకు శిక్షణ తదితరాల కోసం సుమారుగా రూ 25 లక్షల సహాయం అందించినట్లు చెప్పారు. వీరశైవ సమాజ్ నాయకులు. ప్రమాదానికి సంబంధించి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నష్టం తీవ్రత తగ్గిందన్నారు. మరల కళ్యాణ మండపం పునర్నిర్మాణానికి అవసరమైన అంశాలను వీరశైవ సమాజం నాయకులతో చర్చించిన మహేందర్ రెడ్డి. పునర్ నిర్మాణం కోసం తనవంతుగా రూ. 20 లక్షల సహాయం అందిస్తానని ప్రకటించారు. ఇట్టి కార్యక్రమంలో

వీరశైవ సమాజం నాయకులు తంబాకు చంద్రశేఖర్, గణప్ రం శంకర్,దిబ్బలి గౌరీ శంకర్, నిర్ది చంద్రశేఖర్, బీదర్ శేఖర్, గంగ శ్రావణ్, వాలి శ్రవణ్, యువజన దళ్ అధ్యక్ష కార్యదర్శులు శశాంక్, యం చంద్రశేఖర్, సీనియర్ నాయకులు బిర్యట్ రఘు, కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం అధ్యక్షుడు పునీత్, పట్టణ అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్ తదితరులు ఉన్నారు.

## నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చడమే

# ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...

చేశారని సభాపతి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడం జరిగిందని ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం కూడా అదే ఆశయంతో పనిచేస్తుందని ఆయన తెలిపారు. అందుకే రాష్ట్రంలోని పేదల కోసం ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడం జరిగిందని, మంజూరైన వాళ్ళు వెంటనే పనులను మొదలు పెట్టి పూర్తి చేసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన బిల్లులు ఎప్పటికప్పుడు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా మొత్తం నాలుగు విడతల్లో లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోనే డబ్బులు జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

బేస్‌మెంట్ గాని గోడలు గాని శ్లాబ్‌గాని నిర్మాణం పూర్తిచేసుకుంటే అధికారుల కోసం ఎదురుచూడకుండా లబ్ధిదారులే ఫోటో తీసి మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేసినా కూడా డబ్బులు లబ్ధిదారుల ఖాతాలో వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఈ ఏడాది నాలుగు లక్షల యాభై వేల ఇళ్ళ నిర్మాణానికి రాష్ట్ర బడ్జెట్లో 22 వేల 500 కోట్లను కేటాయించడం జరిగిందని తెలిపారు. స్పీకర్ హెూదాలో ఉండడంతో వికారాబాద్ నియోజకవర్గానికి ప్రత్యేకంగా 7000 ఇందిరమ్మ ఇళ్ల వస్తాయని , మన నియోజకవర్గంలో కూడా స్వంత ఇల్లు లేని పేదలందరికి ఏడాదికి కొంత మందికి చొప్పున అందరికి ఇళ్ళను మంజూరు చేయిస్తామని ఆయన తెలిపారు. ఓట్లు వేసిన, వేయనోళ్ళు అనే బేధం లేకుండా రాజకీయాలకు అతీతంగా పేదలకు అందరికీ సంక్షేమ కార్యక్రమాలుఅందుతాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగుంటే అందరికి ఒకేసారి ఇచ్చేవాళ్ళం. కానీ గత ప్రభుత్వం చేసిన 8 లక్షల 20 వేల కోట్ల అప్పులు మిత్తీలు, అసలు వాయిదాలు కట్టడానికే రాష్ట్ర బడ్జెట్లో సగం పోతుందని ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన





అంశాలతో పాటుగా ఇవ్వని హామీలను కూడా చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. పేదలు తృప్తిగా కడుపు నిండా అన్నం తినాలనే మంచి ఆశయంతో దేశంలోనే మొదటి సారిగా మన తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా అందిస్తున్నట్లు సభాపతి తెలిపారు. రాష్ట్రంలో 90 లక్షల కుటుంబాలలో సన్న బియ్యంతో అన్నం తింటున్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం, రైతుల అభివృద్ధి కోసం అధికంగా నిధులను కేటాయిస్తుందని, ప్రజా ప్రభుత్వం వచ్చిన గత 18 నెలల లోనే వ్యవసాయ రంగానికి లక్ష కోట్లు ఖర్చు చేసిందని ఆయన తెలిపారు.

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల కాలంలోనే 25 లక్షల మంది రైతులకు 22 వేల కోట్ల రుణమాఫీ చేసిందని స్పీకర్ తెలిపారు.

మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలు అందరు ఆర్ టి సి బస్సులలో ఉచితంగా ప్రయాణిస్తున్నారని ఆయన తెలిపారు.

200 యూనిట్ల లోపు విద్యుత్ వాడుకునే వారు రాష్ట్రంలో యాభై లక్షల పేద కుటుంబాలకు గృహజ్యోతి పథకం ద్వారా ఉచితంగా కరెంటు సరఫరా అవుతున్నదని ఆయన తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి 10 లక్షలకుపెంచామని,500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ను అందిస్తున్నామని ఆయన తెలిపారు.

ప్రభుత్వం ఏర్పడి ఒక్క ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పారు.


వానాకాలం పంటల సాగుకు రైతు భరోసా డబ్బులు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. నిన్నటి వరకు ఐదు ఎకరాల వరకు రైతులకు అందాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన విధంగా తొమ్మిది రోజులలో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతులకు అందుతాయని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సహకారంతోవికారాబాద్ నియోజకవర్గంఅభివృద్ధి కోసం కావలసిన నిధులను మంజూరు చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో పెద్ద ఎత్తునఉన్నభూములలో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామని, పరిశ్రమల ఏర్పాటుతో 25 వేల మంది స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు అందుతాయని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

అనంతగిరిని పర్యాటకంగా వెయ్యి కోట్లతో అభివృద్ధి పరచి ఈ ప్రాజెక్టుతో యువతకు కూడా పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ధరణి వల్ల రైతుల బాధలను గ్రహించిన ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చి శాశ్వతంగా భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.

చెరువులను పటిష్ట పరిచేందుకు సర్వేలను నిర్వహించిమరమ్మతులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సదానందం, ఎంపిడిఓ విజయ లక్ష్మి, తహసిల్దార్ రవీందర్, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, స్థానిక నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాలలో వానాకాలం పంట పెట్టుబడి నిధులు జమ



మొదటి పేజీ తరువాయి...

రైతులకు రూ. 264 కోట్లు నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోందని అన్నారు. రైతుల బ్యాంకు ఖాతా వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ఇప్పటికే రైతు భరోసా పోర్టల్ లో నమోదు చేశారనిచేశారని అన్నారు. ఈ వివరాలకు అనుగుణంగా శుక్రవారం సాయంత్రం వరకు జిల్లాలోని రైతుల ఖాతాలలో రూ. 264.కోట్ల నిధులు ఇప్పటికే జమ అయ్యాయని కలెక్టర్ వివరించారు. పెట్టుబడి సాయం ప్రారంభించి శు క్రవారం వరకు వ్యవసాయ భూమి కలిగిన జిల్లాలోని రైతుల ఖాతాలలో ఎకరాకు పంట పెట్టుబడి సాయం నిధులను ప్రభుత్వం వారి ఖాతాలలో జమ చేసిందని తెలిపారు. ఇప్పటి వరకు ఐదు ఎకరాల వరకు సాగు భూమి ఉన్న రైతుల ఖాతాలలో నిధులు జమ చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతు భరోసా ఉపయుక్తంగా నిలుస్తుందని కలెక్టర్ అన్నారు.

## కష్టపడి చదివితే ఉన్నతస్థాయికి చేరుకోగలుగుతారు

మొదటి పేజీ తరువాయి...

తెలుసుకున్నారు. పలు సమస్యలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా వాచ్ మెన్ లేకపోవడం వలన పాఠశాల ముగిసిన తర్వాత పరిసర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు పాఠశాల ఆవరణలో మద్యం సేవించడం వంటి అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నారని పిర్యాదు చేశారు. స్పందించిన ఎమ్మెల్యే ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని అక్కడే ఉన్న రాంగోపాల్ పేట ఇన్స్ పెక్టర్ నర్సింగ్ రావుని ఆదేశించారు. తమకు పరిశుభ్రమైన బాత్ రూములు, క్రీడా సామాగ్రి కావాలని, ఖోఖో, వాలీబాల్ కోర్ట్ కావాలని, హ్యాండ్ వాష్ ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరగా 15 రోజులలో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సమాజంలో విద్యతోనే గౌరవం, గుర్తింపు లభిస్తాయని అన్నారు. తమ పిల్లలను ప్రయోజకులను చేయాలనే తల్లిదండ్రులు అనేక కష్టాలకు ఓర్చి తమ పిల్లలను పాఠశాల కు



పంపిస్తున్నారని, మంచిగా చదువుకొని వారికి మంచి గుర్తింపు తీసుకురావాలని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో సరైన వసతులు, సౌకర్యాలు ఉండవనే ఆలోచనతో చాలామంది తమ పిల్లలను లక్షలాది రూపాయల ఫీజులు చెల్లిస్తూ ప్రయివేటు పాఠశాలలకు పంపిస్తున్నారని తెలిపారు. కానీ తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రిగా కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు, వసతులు కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకొచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. నేడు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని తెలిపారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువుకుంటున్న ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఇదే పాఠశాల పూర్వ విద్యార్థి స్వర్ణలత జ్ఞాపకార్థం నూతన తరగతి గదిని నిర్మించిన ఆమె భర్త నంద కుమార్ ను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ పాఠశాలలోని విద్యార్థులు క్రీడలలో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను చాటారని పాఠశాల సిబ్బంది ద్వారా తెలుసుకుని విద్యార్థులను ప్రశంసించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈఓ శ్రీధర్, ప్రధానోపాధ్యాయులు స్వరూప, ఇన్చార్జి హెచ్ఎం కృష్ణమూర్తి, దాత నందకుమార్, మాజీ కార్పొరేటర్ అతెల్లి మల్లిఖార్జున్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు అతెల్లి శ్రీనివాస్ గౌడ్, నాయకులు కిషోర్, ఆకుల హరికృష్ణ, శ్రీహరి, నరసింగం సతీష్, కోటేశ్వర్ గౌడ్, గణేష్, పండుగ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బస్సులకు ఫిట్నెస్ తప్పనిసరి

**రవాణా శాఖ నిబంధనలు పాటించాల్సిందే**

**నిబంధనలకు వ్యతిరేకమైతే వాహనాల సీజ్**

**ఆర్ టి ఏ అధికారులు,పట్టణ పోలీసుల సంయుక్త తనిఖీలు**

**పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తే కఠిన చర్యలు**

**పరిగి ఆర్టిఏ వీరేందర్ నాయక్**

**పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్**





**తాండూర్ జూన్ 20 ప్రజా జ్యోతి :-** విద్య సంస్థలు ఉపయోగించే బస్సులు తప్పనిసరిగా మోటార్ వాహనాల చట్టం ప్రకారం ప్రతి వాహనానికి పిట్నెస్ తప్పనిసరిగా ఉండాలని పరిగి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వీరేందర్ నాయక్, తాండూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ విద్యా సంస్థల యజమానులకు సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శు క్రవారం రోజు తాండూరు పట్టణంలోని పలు పాఠశాలలు, కళాశాలల (విద్యా సంస్థ)ల వాహనాలను(బస్సుల)ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్సులను నడిపించే డ్రైవర్ కు తప్పనిసరిగా 60 ఏళ్ల లోపు వయస్సు కలిగి ఉండాలని సూచించారు.అంతే కాకుండా డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు మోటర్ వెహికల్ నిబంధనల ప్రకారం విద్యాసంస్థలు నడిపిస్తున్న బస్సులకు ఫిట్నెస్ తో పాటు లేబర్ సర్టిఫికెట్, వాహనానికి అండ్ బ్రేక్, పొల్యూషన్ సర్టిఫికెట్, పర్మిట్, తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. విద్యాసంస్థలు కొనసాగిస్తున్న బస్సుల మెట్లు కూడ విద్యార్థులకు అనుకులాంగా 300 మిల్లీమీటర్ల ఎత్తు మాత్రమే ఉండాలని సూచించారు. ప్రతి వాహనములో డ్రైవర్ తో పాటు ఒక హెల్పర్ ఉండాలని సూచించారు. విద్యాసంస్థలు కొనసాగిస్తున్న బస్సులను వాహనాల చట్ట ప్రకారం కొనసాగించాలని సూచించారు. ఇట్టి తనిఖీలలో పరిగి ఆర్టీఏ అధికారులతో పాటు తాండూరు పట్టణ పోలీసులు ఉన్నారు

## తాండూర్ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం టూర్

**కర్ణాటక లోని పలు మార్కెట్లను పరిశీలించిన తాండూర్ మార్కెట్ కమిటీ బృందం**




**తాండూర్ జూన్ 20 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బాల్ రెడ్డి నేతృత్వంలోని పాలకవర్గం కర్ణాటక రాష్ట్రంలోని పలు వ్యవసాయ మార్కెట్ యార్డులను పరిశీలించేందుకు పయనమయ్యారు. శుక్రవారం రోజు కర్ణాటక రాష్ట్రంలో వివిధ వ్యవసాయ మార్కెట్లను పర్యటించిన మార్కెట్ కమిటీ బృందం అక్కడి వ్యవసాయ ఉత్పత్తులు, అలాగే రైతులకు కల్పించే సదుపాయాలపై ఆరా తీశారు. సమీప రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలు రైతులకు ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నాయి అక్కడ పంట దిగుబడులు ఎలా ఉన్నాయి రైతులకు ఉపయోగపడే ఏవైనా అంశాలు ఉన్నాయా అనే దానిపై ప్రత్యేకంగా పరిశీలన చేసినట్లు మార్కెట్ కమిటీ బృందం సభ్యులు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులున్నారు.

## ఎమ్మెల్యే ను కలిసిన రాజ్ పుత్ సంఘ ప్రతినిధులు

**తుల్జా భవాని ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా ఎమ్మెల్యే హామీ**

**రూ 25 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం**



**తాండూర్ జూన్ 20 ప్రజా జ్యోతి:-** తాండూర్ పట్టణంలోని శ్రీ తుల్జా భవాని ఆలయం అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఉంటాయని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తాండూర్ రాజ్ పుత్ సంఘం ప్రతినిధులకు హామీ ఇచ్చారని సంఘం ఉపాధ్యక్షుడు ఉమేష్ సింగ్ ఠాగూర్, ప్రధాన కార్యదర్శి శివానంద్ సింగ్ ఠాకూర్, బషీరాబాద్ పిఎస్ సిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ లు ఒక ప్రకటనలో వెల్లడించారు. శు క్రవారం రోజు హైదరాబాదులోని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసామని రాజ్ పుత్ సంఘం ప్రతినిధులు చెప్పారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తుల్జా భవాని ఆలయ అభివృద్ధితో

పాటుగా కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కేటాయించిన స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులను రూ 25 లక్షల నిధులతో ప్రారంభిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో రాజ్ పుత్ సంఘం మాజీ అధ్యక్షుడు ఠాగూర్ మహేష్ సింగ్, ఠాగూర్ రమేష్ సింగ్, యువజన అధ్యక్షులు ఠాకూర్ దీపక్ సింగ్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా సౌభాగ్యం..

**పిఎసిఎస్ చైర్మన్ జయకృష్ణ**



**బొంరాస్ పెట్ జులై 20 ప్రజా జ్యోతి:** బొంరాస్ పెట్ మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో శుక్రవారం రోజు ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పిఎసిఎస్ చైర్మన్ జయకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ"రేవంత్ రెడ్డి వారి చొరవతో నిరుపేదలకు ఈ పథకం కింద ఎందరికో లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహులు గౌడ్ , పి ఏ సి ఎస్ చైర్మన్ జయ కృష్ణ, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, కిష్టప్ప ,రవి గౌడ్, రాములు, కొత్తూరు గ్రామ మాజీ సర్పంచ్ భీమ్రావు , ప్రవీణ్ , మహేందర్, మాజీ ఎంపీటీసీ భీమ్ రెడ్డి మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలపై డిఇఓ చర్యలు తీసుకోవాలి

**పరిగి ఏబీవీపీ నాయకులు**




**పరిగి, జూన్ 20 (ప్రజాజ్యోతి) :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ పరిగి శాఖ ఆధ్వర్యంలో మాస్టర్ మైండ్ ప్రైవేట్ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు నిరుద్ధంగా అధిక ఫీజులు, పుస్తకాలు, యూనిఫార్మ్, పేరుతో వేల రూపాయల వసూలు చేస్తూ విద్యను వ్యాపరంగా మార్చాస్తున్నారని దీనిపై వికారాబాద్ జిల్లా డిఇఒ పరిగి ఎంఇఒ లు చర్యలు తీసుకోవాలని పరిగి ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీపీ నాయకులు పరిగి ఏబీవీపీ నగర కార్యదర్శి గణేష్ నాయక్, కార్యకర్తలు సాయి గణేష్, అఖిల్, సాయి విశ్వనాథ్, కార్తీక్, శ్రీధర్, సేవేంద్రనాథ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## బియంఎస్ కార్మిక సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా వి అనసూయ

### అంగన్వాడి టీచర్ల హక్కుల కోసం పోరాడుతా



**తాండూర్ జూన్ 20 ప్రజా జ్యోతి :-** భారతీయ మజ్దూర్ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీగా వడ్త్యా అనసూయ నియామకం అయినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా అంగన్వాడి టీచర్లు చాలీచాలని వేతనంతో పని చేస్తున్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని విమర్శించారు. నిరంతరాయంగా అంగన్వాడి టీచర్ల హక్కుల సాధన కోసం పోరాడుతానని చెప్పారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం అంగన్వాడి టీచర్లకు ప్రభుత్వం రూ 20వేల నుండి రూ 26 వేల వరకు వేతనం పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్ల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తానని ప్రకటించారు.

## పేదల సొంతింటి కల నిజం కానుంది

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం భూమి పూజ చేసిన నాయకులు





**తాండూర్ జూన్ 20 ప్రజా జ్యోతి:-** ఎన్నో ఏండ్లుగా ఇల్లు లేని పేదలు ఎదురుచూస్తున్న పేదల ఇంటి నిర్మాణం కళ నేడు రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో సహకారం చేస్తుందని మిట్టబాస్పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్లు, కాంగ్రెస్ నాయకులు చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం తెస్తామని ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నేడు మిట్టబాస్పల్లి గ్రామ ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరుతో ఆ కళ నిజమైందన్నారు.

ఇల్లు లేని పేదలకు రూ 5 లక్షల ఆర్థిక సహాయం చేసి వారికి సొంత ఇల్లు నిర్మించుకునే అవకాశం ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేద కుటుంబాలకు ఇచ్చిన హామీని నెరవేర్చడం కోసం కంకణ బద్దులై ఉన్నారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో గ్రామాలలో ఒక పండగ వాతావరణం నెలకొందన్నారు. శుక్రవారం రోజు మిట్టబాస్సల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులు భూమి పూజ చేసి ఇంటి నిర్మాణానికి ముగ్గు వేసే కార్యక్రమం పనులు చేపట్టడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇస్మాయిల్, మల్లప్ప, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుడు జగదీష్, మాజీ ఉపసర్పంచ్ గోవిందు, నాయకులు నర్సిములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌లోని అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఆందోళన, ధర్నా

### ఇంటర్వ్యూ ఉందని ప్రకటించి, తీరా వాయిదా వేశామని చెప్పడంతో ఆగ్రయించిన నిరుద్యోగులు

### పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో రంగంలోకి దిగిన పోలీసులు

### పోలీసులకు ఇంటర్వ్యూకి వచ్చిన యువకుల మధ్య వాగ్వివాదం

### కాలయాపన చేయకుండా తక్షణమే ఇంటర్వ్యూ జరపాలి- నిరుద్యోగులు





**రాజేంద్రనగర్, జూన్ 20 (ప్రజా జ్యోతి)** యూనివర్సిటీ అధికారులు కాలయాపన చేయకుండా తక్షణమే ఇంటర్వ్యూ జరపాలని ఇంటర్వ్యూకు వచ్చిన నిరుద్యోగులు డిమాండ్ చేశారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న 20 అసిస్టెంట్ వార్డ్ పోస్టులకు యూనివర్సిటీ అధికారులు వెబ్సైట్లో 20వ తేదీ ఇంటర్వ్యూలు ఉంటాయని డేట్ లను ప్రకటించారు. దీంతో తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి దాదాపు రెండు వందల పైగా యువతి యువకులు నిరుద్యోగులు పెద్ద ఎత్తున రాజేంద్రనగర్ లోని వ్యవసాయ యూనివర్సిటీ పరిపాలన భవనానికి చేరుకున్నారు యూనివర్సిటీ అధికారులు మాత్రం ఇంటర్వ్యూ వాయిదా వేశామని చెప్పడంతో




ఒక్కసారిగా ఆగ్రహించిన నిరుద్యోగులు పరిపాలన భవనం ముందు ఆందోళన చేస్తూ ధర్నాకు దిగారు దీంతో పరిస్థితి ఉద్ధృతంగా మారడంతో రాజేంద్రనగర్ పోలీసులకు యూనివర్సిటీ అధికారులు సమాచారం ఇవ్వడంతో వెంటనే రాజేంద్రనగర్ ఏసిపి శ్రీనివాస్ పోలీస్ బృందంతో అక్కడ చేరుకొని నిరుద్యోగులను సముదాయించే ప్రయత్నం చేయడంతో మాకు వెంటనే ఇంటర్వ్యూలు జరపాలని పెద్ద ఎత్తున అందరూ ఆందోళన దిగారు. ఇంటర్వ్యూలు ఉన్నాయని యూనివర్సిటీ అధికారులే డేటు ప్రకటించి ఇప్పుడు తీరా కష్టపడి ఇక్కడికి చేరుకుంటే ఇంటర్వ్యూ వాయిదా వేశామని చెప్పడం ఎంతవరకు సమంజసం అన్నారు. నిరుద్యోగుల జీవితాలతో యూనివర్సిటీ అధికారులు చెలగాటమాడుతున్నారని ఖాళీగా ఉన్న పోస్టులను లోపాయికారా ఒప్పందాలతో ఎవరికో ఇచ్చుకున్నట్లు అనుమానాలు వస్తున్నాయన్నారు. ఇప్పటికైనా యూనివర్సిటీ అధికారులు నిష్పక్షపాతంగా ఇంటర్వ్యూలు జరిపి అర్హులైన వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

యూనివర్సిటీ అధికారులు మాట్లాడుతూ యూనివర్సిటీలో 20 అసిస్టెంట్ వార్డ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని 9వ తేదీన వెబ్సైట్లో పెట్టడం జరిగిందని, దీనికి సంబంధించి 20వ తేదీన ఇంటర్వ్యూ ఉందని నమోదు చేయడం జరిగిందన్నారు. కానీ 17వ తేదీనే తిరిగి ఇంటర్వ్యూ ని వాయిదా వేస్తున్నట్లు కూడా వెబ్సైట్లో పోస్ట్ చేశామన్నారు. దీనికి సంబంధించిన ఇంటర్వ్యూ మళ్లీ ఎప్పుడు పెడతామనేది ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు మరో తేదీ ప్రకటిస్తామన్నారు.

## కాగితాలకే పరిమితం అయిన కొడంగల్ అభివృద్ధి !

### కొడంగల్ నియోజకవర్గ ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు ఎస్ బి గుల్షన్



**కొడంగల్ జూన్ 20 ప్రజా జ్యోతి న్యూస్ :** శుక్రవారం కొడంగల్ నియోజకవర్గంలోని ఎంఐఎం పార్టీ ఆఫీసులో కొడంగల్ నియోజకవర్గ ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు ఎస్ బి గొల్షన్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొడంగల్ నుంచి ఎమ్మెల్యే గా గెలుపొందిన రేవంత్ రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టడం తో కొడంగల్ రూపు రేఖలు మారుతాయని భావించిన ప్రజలకు అభివృద్ధి మాత్రం కాగితాలకే పరిమితం అయిందని కోట్లాది రూపాయలు అభివృద్ధికి మంజూరు చేస్తున్నామంటున్న ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఎక్కడో కనిపించడం లేదన్నారు . కొడంగల్ అంబేద్కర్ చౌరస్తా మరియు, వినాయక చౌరస్తాలను విస్తరిస్తమని అంబెద్కర్ చౌరస్తాలో విస్తరణ చేపట్టకుండా నామమాత్రపు పనులతో అధికారులు చేతులు దులుపుకున్నారన్నారు అదే విధంగా కొడంగల్ శిథిలవస్థకు చేరిన షాదీ ఖానా నూతనంగా నిర్మిస్తామని నిధులు మంజూరైనట్లు ప్రొసీడింగ్ తో చేతులు దులుపుకున్నారన్నారు హామీలు ఇవ్వడం, విస్మరించడం పరిపాటిగా మారిందన్నారు ప్రభుత్వాలు ముస్లింలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నా.. కొంత మంది నాయకులు తమ స్వలాభం చూసుకోవడం.. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం మభ్య పెడుతున్నారన్నారు పాలకులు మారుతున్నా.. కొడంగల్ కు పట్టిన శని మాత్రం వీడటం లేదు. సీఎం ఇలాఖ అంటే ఏ మేర అభివృద్ధి జరుగుతుందో భావించిన ప్రజలు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావొస్తున్నా.. కాగితాలకే పరిమితం కావడంతో అభివృద్ధి జరుగుతుందో..? లేదోననే..? అయోమయంలో ఉన్నారు. కొడంగల్ అభివృద్ధి ఎందుకు చేపట్టడం లేదో, ఎవరు అడ్డు పడుతున్నారోనని ప్రజల్లో అనుమానం వ్యక్తం అవుతుంది. కొడంగల్ అభివృద్ధి గురించి అడిగే నాయకులు కానరావడం లేదన్నారు వారి సొంత ప్రయోజనాలు, స్వలాభంపైనే వారి దృష్టి ఉందని కేవలం ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప వారు అభివృద్ధి గురించి ఆలోచించే పరిస్థితి కనిపించడం లేదు. ఇప్పుడు అభివృద్ధి జరగకుంటే వందేళ్లు అయినా అభివృద్ధి జరగదని ప్రజలు చర్చించుకుంటున్నారు, ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ పై ప్రత్యేక చొరవతో సిరిసిల్ల, గజ్వేల్ తరహా అభివృద్ధిని చేపట్టి చిత్త శుద్ధిని చాటుకోవాలన్నారు.

## ఇంటి పరిసరాలను ప్రతి ఒక్కరు శుభ్రంగా ఉంచుకోవాలి

### నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి

### 100 రోజుల ప్రణాళికలో భాగంగా నార్సింగి మున్సిపాలిటీలో డ్రై ఫ్రైడే కార్యక్రమం

### ఇండ్లలో ఉన్న పూల కుండీలు, పాత టైర్లలో ఉన్న నీటిని పారబోసిన మున్సిపల్ వార్డు అధికారులు, ఆశా వర్కర్లు,జవాన్లు సానిటరీ సిబ్బంది






**రాజేంద్రనగర్, జూన్ 20 (ప్రజా జ్యోతి)** ఇంటి పరిసరాలను ప్రతి ఒక్కరు శుభ్రంగా ఉంచుకోవాలని నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 100 రోజుల ప్రణాళిక లో భాగంగా శుక్రవారం రంగారెడ్డి జిల్లా నార్సింగి మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో డ్రై ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇండ్లలోని పూల కుండీలో, పాత టైర్లలో పాత నీటిని పారబోసిన మున్సిపల్ సిబ్బంది.ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలం కావడంతో వర్షాలు పడి నీరు నిలవడం వల్ల అక్కడ దోమలు, ఈగలు చేరి అంటి వ్యాధులు ప్రభులే అవకాశం ఉందని అన్నారు. నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు వెళ్లిపోయేలా చూసుకోవాలన్నారు. ఇండ్లలోని పాత టైర్లు,ట్యూబ్ లు, పాత డబ్బాలలో నీరు నిలవకుండా శుభ్రం చేసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపాలిటీ వార్డు అధికారులు, జవాన్లు, ఆశా వర్కర్లు, సానిటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా అవసరాలు గుర్తించి తీర్చడమే
# ప్రజా నాయకుడి లక్షణం

**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 20 (ప్రజా జ్యోతి)** నమ్ముకున్న ప్రజలకు న్యాయం చేస్తూ వారి కష్టసుఖాల్లోపాలు పంచుకోవడమే నాయకుడి లక్షణం అని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్,మాజీ ఎంపీ మధుయాష్కిఅన్నారు.శుక్రవారం వనస్థలిపురం డివిజన్ లోని ప్రశాంత్ నగర్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు తో కలిసి పర్యటించి కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసు కున్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవాలయంలో వారు పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలు కాలనీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మధుయాష్కీ పాల్గొని ప్రసంగి ంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం జిహెచ్ఎంసి అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందన్నారు.ప్రజలు చెల్లించిన నిధులన్నీటిని కాళేశ్వరం ప్రాజెక్టు తరలించి నగర ప్రజలకు అన్యాయం చేశారన్నారు. కానీ తమ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన 18 నెలల్లో



జిహెచ్ఎంసికి నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు కొనసాగిస్తుందన్నారు.ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి చేయడం తమ ఉద్దేశం కాదని. ప్రజలకు ఏది అవసరమో అది చేస్తూ ముందు కెళ్లడమే ఒక ప్రజానాయకుడు లక్షణం అన్నారు. అదే తాను చేస్తున్నట్లు పేర్కొన్నారు. కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తూ, రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు తదితర మౌలిక సదుపాయాలను పంపిస్తున్నట్లు వివరించారు .అభివృద్ధి పనుల్లో నాణ్యత ఉండేలా కాలనీ సంక్షేమ సంఘాల పద్ధతులు పర్యవేక్షణ చేయాలని సూచిం చారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, బుడ్డ సత్యనారాయణ, కర్మన్ఘాట్ దేవాలయ కమిటీ డైరెక్టర్ కవిత, మహిళా నాయకురాలు స్వర్ణ మాధవి, ప్రశాంత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బాలాజీనాథ్, సెక్రటరీ కరుణాకర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి, జాయింట్ సెక్రటరీ. బాబు, అంజయ్యకార్యవర్గ సభ్యులు శ్రీ కనకదుర్గ ఆలయ కమిటీ చైర్మన్ భుజంగారెడ్డి, సెక్రటరీ పద్మారెడ్డి, యుగంధర్ రెడ్డి,కోశాధికారి వీరేశం, మరియు ఆలయ కమిటీ సభ్యులు కాలనీ పెద్దలు గుట్టం గోపాల్ రెడ్డి, కర్నాటి కృష్ణమూర్తి,వేణు, శ్రీనివాసు, మల్లేష్, నరసయ్య, బసవయ్య పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్లు రికవరీ

**బాధితులకు అందజేత**



**పరిగి, జూన్ 20 (ప్రజాజ్యోతి) :** పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలో తమ సెల్ ఫోన్లు పోగొట్టుకున్న నలుగురు వ్యక్తుల సెల్ ఫోన్లను పరిగి పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి సెల్ ఫోన్లు రికవరీ చేసి శుక్రవారం సంభందిత బాదితులకు అందించారు. రికవరీ చేసిన సెల్ ఫోన్లను నర్సింహులు నివాసం మాదారం గ్రామం, హమీద్ పరిగి, రమేష్ పరిగి, మహిపాల్ గడిసింగాపూర్ గ్రామం అనే నలుగురు వ్యక్తులకు అప్పగించినట్లు పరిగి ఎస్ హెచ్ఓ, ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు. పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలో తమ సెల్ ఫోన్లు పోగొట్టుకొని పోలీస్ వారికి ఫిర్యాదు ఇవ్వగా వారి ఫిర్యాదులను స్వీకరించి సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్ ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అప్పగించడం జరిగిందని, అదేవిధంగా ఈ నెలలో మొత్తం 15 సెల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అప్పగించామని ఎస్ఐ తెలిపారు.

## అంబేద్కర్ ఆశ సాధనకు కృషి చేయాలి

**అంబేద్కర్ సేన అఖిల భారత కార్యదర్శి రెడ్డిమల్ల శ్రీనివాస్**

**అంబేద్కర్ సేన రాష్ట్ర కార్య నిర్వహక కమిటీ సభ్యులుగా బోడ ప్రకాష్ నియామకం**



**చేవెళ్ల జూన్ 20(ప్రజా జ్యోతి):** అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అంబేద్కర్ సేన అఖిల భారత కార్యదర్శి రెడ్డిమల్ల శ్రీనివాస్ అన్నారు. అంబేద్కర్ సేన తెలంగాణ రాష్ట్ర కార్య నిర్వాహక కమిటీ సభ్యులుగా, సోషల్ మీడియా ఇంచార్జ్‌గా చేవెళ్ల మున్సిపల్ దామరగిద్ద వార్డుకి చెందిన బోడ ప్రకాష్ నియామకమయ్యారు. అంబేద్కర్ సేన అఖిల భారత కార్యదర్శి రెడ్డిమల్ల శ్రీనివాస్ శుక్రవారం నియామక పత్రాన్ని బోడ ప్రకాష్ కు అందజేశారు. ఈ సందర్భంగా బోడ ప్రకాష్ మాట్లాడుతూ.. నాపై నమ్మకముంచి పదవిని కట్టబెట్టినందుకు నమ్మకాన్ని వమ్ముచేయకుండా అందరిని కలుపుకుని అంబేద్కర్ సేన అబివృద్ధికి పాటుపడుతానన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు తనవంతు కృషిచేస్తానన్నారు. అనంతరం పదవి ఎంపికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదులు తెలియజేశారు.

## యెన్కెపల్లి రైతు భాధితులకు హామీలను అమలు చేయండి



**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందచేసిన కాలే యాదయ్య**

**టి పి సి సి కాంగ్రెస్ నాయకులు షాబాద్ దర్శన్**

**మొయినాబాద్: జూన్ 20 (ప్రజా జ్యోతి )** ప్రభుత్వం గోశాలను మొయినాబాద్ మున్సిపాలిటీ యెన్కెపల్లి గ్రామానికి తరలిస్తున్న విషయం విధితమే కావున రైతులు నష్టపోకుండా ఉండడానికి స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య, రైతుల తరుపున పలు డిమాండ్ లను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి కి విజ్ఞప్తి చేసారు. యెన్కెపల్లి లో భూములను కోల్పోతున్న రైతులకు వెయ్యి గజాల భూమిని ఇవ్వాలని, అదే విధంగా గోశాల ఏర్పాటు చేసిన తరువాత వాటిలో పనికోసం భూనిర్వసితులకే అవకాశం కలిపించి వారికి ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని మరియు పలు విన్నపాలు చేసినట్టు సమాచారం. ప్రభుత్వం రైతుల పట్ల సానుకూలంగా ఉందని వారికి కచ్చితంగా న్యాయం చేసే విధంగా తను కూడా ప్రయత్నాలు చేస్తునట్టు, అదే విధంగా ఈ విషయం పైన త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మరియు రెవిన్యూ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ ను కలుస్తానని వారికి రైతుల ఆవేదనను తెలియచేస్తానని, బాధితులు ధైర్యంగా ఉండాలని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి కాంగ్రెస్ నాయకులు షాబాద్ దర్శన్, శ్రీరామ్ నగర్ మాజీ ఎంపిటిసి పట్నం రామ్ రెడ్డి,యెన్కెపల్లి మాజీ సర్పంచ్ కొత్తపల్లి అమర్నాథ్ రెడ్డి, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కావలి రమేష్ ముదిరాజ్, కాలే శ్రీకాంత్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమ్మరి రాము, నారాయణపురం మహేందర్ ముదిరాజ్, ముదిగొండ ఈశ్వర్ యాదవ్, సత్యనారాయణ, ఆనిమోని సురేష్, రైతులు పాల్గొన్నారు.

## వేతనాల అందక 1962 సిబ్బంది అవస్థలు




**చేవెళ్ల జూన్20 (ప్రజా జ్యోతి):** పశు సంచార వైద్య సేవల సిబ్బందికి వేతనాలు అందక అవస్థలు పడుతున్నరు. పశు వులకు మెరుగైన సేవలు అందించాలనే సంకల్పంతో 2017లో పశు సంచార వైద్య సేవల (1962 అంబులెన్స్)ను ప్రారంభించారు. జిల్లాలోని చేవెళ్ల నియోజకవర్గానికి ఒక అంబులెన్స్ కేటాయించారు. ఇందులో డాక్టర్, సహాయకులు, డ్రైవర్, హెల్పర్ విధులు నిర్వర్తిస్తున్నారు. రైతులు 1962 నంబర్ కు కాల్ చేసిన వెంటనే అంబులెన్స్ అక్కడకు వెళ్లి పశు వులకు వైద్యం అందిస్తారు. మూగ జీవాల పాలిట సంజీవనిలా పని చేస్తున్న 1962 అంబులెన్స్ పని చేస్తున్న సిబ్బందికి వేతనాలు రాక దుర్భర జీవితాలను గడుపుతున్నారు. 3 నెలలుగా జీతాలు లేక సిబ్బంది కుటుంబ పోషణ కోసం భారమవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన సరైన సమయానికి జీతాలు ఇవ్వడం లేదని అన్నారు. చాలీచాలని జీతాలతో తాము జీవనం సాగిస్తున్నామని అయినా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. వేతనాలు లేకున్నా సిబ్బంది మాత్రం మూగ జీవాలపై ఉన్న ప్రేమతో అంకిత భావంతో విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 1962 అంబులెన్స్ అగక ముందే.. సిబ్బంది వేతనాలు విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

## ఆర్పీఎల్‌లో హైదరాబాద్ హీరోస్ హ్యాట్రిక్ విజయం



హైదరాబాద్, జూన్ 20 (ప్రజా జ్యోతి) : జీఎంఆర్ రగ్బీ ప్రీమియర్ లీగ్(ఆర్పీఎల్) తొలి సీజన్‌లో హైదరాబాద్ హీరోస్ మరో సంచలన విజయంతో హ్యాట్రిక్ సాధించిందని ఆర్పీఎల్ ప్రతినిధులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో హీరోస్ 43-12 స్కోరు తేడాతో కళింగ బ్లాక్ టైగర్స్ ను చిత్తు చేసిందన్నారు. వరుసగా మూడో విజయంతో హీరోస్ పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో నిలిచిందన్నారు. ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ హీరోస్ ఏడు ట్రైలను సాధించిందని అన్నారు. జట్టులోని ఆరుగురు ఆటగాళ్లు ట్రైలు చేసి తమ సత్తా చాటారని తెలిపారు. జోజి నాసోవా రెండు ట్రైలతో అద్భుత ప్రదర్శన కనబరచగా, టెరియో తమాని నాలుగు ట్రైలను కన్వర్ట్ చేసి జట్టుకు అదనంగా 8 పాయింట్లను అందించాడని తెలిపారు.

## ఇంటి నుండి బయటకు వెళ్లిన యువకుడు అదృశ్యం



అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 20 (ప్రజా జ్యోతి) ఇంటి నుండి బయటకు వెళ్లిన ఓ యువకుడు తిరిగిరాని సంఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ గిరీష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా కురివి మండలం సిరోలు గ్రామానికి చెందిన పేరం రాజు(22)బ్రతుకుతెరువు నిమిత్తం వనస్థలిపురంలోని కమలానగర్ కు వచ్చి నివసిస్తున్నాడు.ఈ క్రమంలో ఈనెల 19 గురువారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఇంటి నుండి వెళ్లిపోయాడు.బయటకు వెళ్లిన రాజు ఎంతకు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో ఇరుగుపొరుగు ఇళ్లలో బంధువుల వద్ద ఆరా తీసిన ఫలితం లేకపోవడంతో రాజు తండ్రి మల్లయ్య శుక్రవారం రోజు వనస్థలిపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు,తన కుమారుడికి మద్యం సేవించే అలవాటు ఉందని ఇంటి నుండి వెళ్లే సమయంలో బ్లాక్ కలర్ టీ షర్ట్ బ్లాక్ కలర్ షార్ట్ ధరించాడని,చామన చాయ రంగు కలిగి సుమారు 6 ఫీట్లు ఎత్తు ఉంటాడని వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు.వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మహేష్ పర్యవేక్షణలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని,యువకుడి ఆచూకీ తెలిసినవారు 8712662637,8712662300,8712662279ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని ఎస్సై గిరీష్ కుమార్ తెలిపారు.

# విద్యార్థుల భద్రత ప్రథమ ప్రాధాన్యత

### పాఠశాల బస్సులు, వ్యాన్‌లపై జిల్లా పోలీసుల ప్రత్యేక నిఘా

### జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి





వికారాబాద్ ప్రతినిధి, జూన్ 20(ప్రజా జ్యోతి): జిల్లాలో పాఠశాలలు తిరిగి తెరుచుకుంటున్న నేపథ్యంలో, విద్యార్థుల రవాణాకు ఉపయోగించే పాఠశాల వ్యాన్లు, బస్సులపై ప్రత్యేక నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి శుక్రవారం జిల్లా పోలీసు అధికారులకు టెలీ కాన్ఫరెన్స్‌లో ఆదేశించారు. విద్యార్థుల భద్రతే ప్రథమ ప్రాధాన్యతగా పనిచేయాలని సూచించారు. పాఠశాలల యాజమాన్యాలు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలను పాటించాలని సూచించారు. ముఖ్యంగా, విద్యార్థులను తీసుకెళ్లే వాహనాలకు గుర్తింపు పొందిన డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వ్యక్తులనే డ్రైవర్లుగా నియమించాలి అని స్పష్టం చేశారు. అలాగే, రవాణాకు ఉపయోగించే వాహనాలు తప్పనిసరిగా ఫిట్‌నెస్ కలిగి ఉండాలి అని ఆదేశించారు. కాలం చెల్లిన లేదా ఫిట్‌నెస్ లేని వాహనాలను విద్యార్థుల రవాణాకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

**ఎస్పీ ఇచ్చిన కీలక ఆదేశాలు:**

వాహన పత్రాలు: వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు (రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పర్మిట్, కాలుష్య నియంత్రణ పత్రం - పియుసి) సక్రమంగా ఉండాలి. పత్రాలు లేని వాహనాలను సంబంధిత అధికారులతో కలసి తక్షణమే సీజ్ చేయాలని ఆదేశించారు.

**డ్రైవర్ల వివరాలు:** డ్రైవర్ల పూర్తి వివరాలు, వారి చిరునామా, ఫోన్ నంబర్లు, పోలీస్ వెరిఫికేషన్ నివేదికలను పాఠశాల యాజమాన్యం వద్ద తప్పనిసరిగా ఉంచుకోవాలి. డ్రైవర్ల ప్రవర్తనపై నిరంతరం నిఘా ఉంచాలి.

**డ్రంక్ అండ్ డ్రైవ్ పై నిఘా:** డ్రైవర్లు డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదని ఎస్పీ గట్టిగా హెచ్చరించారు. యాజమాన్యాలు డ్రైవర్ల అలవాట్లపై నిఘా పెట్టాలని, మద్యం సేవించి వాహనం నడిపే డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**సీటింగ్ సామర్థ్యం:** వాహనాల సీటింగ్ సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించకూడదు. ఇది ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని గుర్తు చేశారు. ఓవర్‌లోడింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. వేగ పరిమితి: పాఠశాల వాహనాలు నిర్ణీత వేగ పరిమితిని మించకుండా చూసుకోవాలి. నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలు, రద్దీ ప్రాంతాల్లో వేగ పరిమితిని తప్పనిసరిగా పాటించాలి.

పాఠశాలల బాధ్యత: పాఠశాల యాజమాన్యాలు తమ వాహనాల్లో సీసీ కెమెరాలు, స్పీడ్ గవర్నర్‌లు ఏర్పాటు చేయాలని, అగ్నిమాపక పరికరాలు, ప్రథమ చికిత్స కిట్ అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రతి వాహనంలో తప్పనిసరిగా మహిళా సహాయకులు లేదా కేర్ టేకర్ ఉండాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించడానికి హెల్ప్‌లైన్ నంబర్లను వాహనం వెలుపల స్పష్టంగా ప్రదర్శించాలి.

**తనిఖీలు:** జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పాఠశాల బస్సులు, వ్యాన్లను అకస్మికంగా ఆర్‌టిఏ అధికారులతో కలసి తనిఖీ చేయాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై మోటారు వాహనాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. ఈ తనిఖీలు నిరంతరం కొనసాగాలని సూచించారు.

అవగాహన కార్యక్రమాలు: డ్రైవర్లకు, విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, భద్రతా ప్రమాణాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పాఠశాల యాజమాన్యాలకు సూచించారు. ఈ చర్యలన్నీ విద్యార్థుల సురక్షిత ప్రయాణానికి దోహదపడతాయని, ప్రజలు, తల్లిదండ్రులు విద్యార్థుల రవాణా పైన నిఘా పెట్టాలని, ఏమైనా నిబంధనల ఉల్లంఘనలు గమనిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ఎస్పీ కె. నారాయణ రెడ్డి, కోరారు. పోలీసులకు సహకరించి విద్యార్థుల భద్రతకు తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.

# మూడు సార్లు గెలిచాడు, ముప్పై చెరువు, కుంటలని కబ్జా చేశాడు

### కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే అని మండిపడ్డారు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కోలన్ హనుమంత్ రెడ్డి.



కుత్బుల్లాపూర్ జూన్ 20(ప్రజా జ్యోతి) సూరారం లోని పలు కాలనీల్లో బోరు బావులు ఎండిపోయి తీవ్ర నీటి కొరత ఏర్పడింది అంటూ కాలని వాసులు కొందరు రెడ్డిని కలిసి సమస్యను విన్నవించుకోగా... ఇవ్వాల కాలనీల్లో పర్యటించిన ఆయన స్థానికంగా ఉన్న నీటి కుంటను కబ్జా చేయడం వల్లనే నీటి కొరత ఏర్పడింది అన్నారు.సర్వే నెంబర్.21లో ఉన్న కొత్త కుంట చెరువు ను కొందరు బి ఆర్ ఎస్ నాయకులు మట్టి పోసి,పూడ్చి చెరువును కబ్జాలు చేస్తున్నారని రూములు నిర్మించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోనీ పలు చెరువు లను స్థానిక ఎమ్మెల్యే అనుచరులు కబ్జాలు చేసి,ఆక్రమలకు పాల్పడ్డారని, వారిని వదిలే ప్రసక్తి లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చాక, చెరువులు,

ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు ప్రభుత్వం హైడ్రా ను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు.కొత్త కుంట చెరువును ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తామని,ఆక్రమణకు గురైన చెరువులను పునర్మించే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు.కోలన్ హనుమంత్ రెడ్డి(కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ,

సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల్ల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు

సంతోష్ ముదిరాజ్, 130 డివిజన్ అధ్యక్షులు సోమన్న గారి శ్రీధర్ రెడ్డి మరియు , శ్రీ రామ్ నగర్ మరియు కృష్ణ నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై బెదిరింపులకు పాల్పడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్

**పదే పదే యూట్యూబ్ గాళ్లు అంటూ చిన్న చూపు**

**చైర్మన్ కు వ్యతిరేకంగా వార్తలు రాసిన వారిపై అక్రమ కేసులు పెట్టించే కుట్ర**

**జర్నలిస్టులపై బెదిరింపులకు పాల్పడిన మార్కెట్ కమిటీ చైర్మన్‌పై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది**




**కుల్కచర్ల మండలం ప్రజా జ్యోతి జూన్ 20** అవినీతి అక్రమాల పై కొందరు అధికార పార్టీ నాయకుల పని తీరును ఎత్తిచూపుతూ నిరంతరం వారిని ప్రశ్నిస్తూ వార్తలు రాస్తున్న జర్నలిస్టులను బెదిరింపులకు గురి చేస్తూ వారిపై అక్రమ కేసులు పెట్టించే ప్రయత్నం చేస్తున్న కుల్కచర్ల మండల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు,

ఈనెల 19 గురువారం నాడు హ్యూమెన్ రైట్స్ ప్రొటెక్షన్ సర్వీస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ షా మహమ్మద్ హుసైని,జిల్లా వ్యాప్తంగా చేపడుతున్న భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమంలో భాగంగా ప్రోటోకాల్,విషయంలో అధికారులను పక్కనపెట్టి వివిధ హోదాలో ఉన్న నాయకులకు మార్కెట్ కమిటీ చైర్మన్ లకు ప్రత్యేకత ఇస్తున్నారు.ఇది చట్టంలో ఎక్కడ లేదు అంటూ ఖండించడం జరిగింది.ఇట్టి వార్తను మీ పత్రికల్లో ప్రచురించండి అంటూ జర్నలిస్టులను కోరగా దీనికి సంబంధించి కొందరు జర్నలిస్టులు,ఇట్టి వార్త ఆయా దినపత్రికలలో ప్రచురించడం జరిగింది.దీనిలో భాగంగా జిల్లాలో ఉన్నటువంటి మార్కెట్ కమిటీ చైర్మన్ లనే కాకుండా ఆయా పార్టీల్లో వివిధ హోదాలో ఉన్న నాయకులను ఉద్దేశించి వార్త రాస్తే జిల్లాలో నేనొక్కడినే మార్కెట్ కమిటీ చైర్మన్ ని ఉన్న అన్నట్టు వార్త కవర్ చేసిన జర్నలిస్టులను టార్గెట్ చేస్తూ..వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసి అక్రమ కేసులు,పెట్టించే ప్రయత్నం చేస్తున్నారు.ఈ విషయం తెలుసుకున్న వార్త రాసినటువంటి జర్నలిస్టులు,పదే పదే వాళ్ళు యూట్యూబ్ గాళ్లు చిన్న పేపర్ వాళ్ళు ఏం చేయరు. అంటూ కించపరుస్తూ వారి మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడడమే కాకుండా వార్తలు రాసిన వారికి వారి అనుచరులతో ఫోను చేసి జర్నలిస్టులపై బెదిరింపులకు పాల్పడిన మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కుల్కచర్ల ప్రెస్ క్లబ్ 1 కమిటీ ఆధ్వర్యంలో కుల్కచర్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కుల్కచర్ల మండలంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గా కొనసాగుతున్న ఆంజనేయులు,అనే వ్యక్తి వ్యక్తిగతంగా మాపై కక్షపూరితంగా పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఆ వార్త ఓ మండలానికి సంబంధించింది కాదు...జిల్లాకు సంబంధించిన వార్త, జిల్లాలో ఏ మార్కెట్ కమిటీ చైర్మన్లకు లేని నొప్పి ఈయనకు ఎందుకు జిల్లా వ్యాప్తంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గా అతను ఒక్కడే కొనసాగుతున్నాడా సమాధానం చెప్పాలి.ప్రభుత్వం చేపడుతున్న సమావేశాలకు వెళ్లేటప్పుడు ప్రోటోకాల్ పాటించడం లేదని తానంతట తానే ఒప్పుకున్నట్టుంది ఆయన వ్యవహారం అంటూ ఎద్దేవా చేశారు.అధికార మదంతో రెచ్చిపోతూ..కొందరు జర్నలిస్టులను టార్గెట్ చేస్తూ పదే పదే యూట్యూబర్లు అంటూ వాళ్ళని ఏలానా చేసినట్టు మాట్లాడడం కరెక్టు కాదన్నారు.అంటే అధికారం మాదే మేము ఏం చేసినా ఏం చెప్పినా నడుస్తది అనే ఉద్దేశంతో రెచ్చిపోతున్నారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదన్నారు.ఆ వార్తలో ప్రత్యేకంగా మీ పేరు ఎక్కడైనా రాశారా అసలు అది మీరు గమనించారా రాష్ట్రంలో జిల్లాలో మీరు ఒక్కరే మార్కెట్ కమిటీ చైర్మన్ గా కొనసాగుతున్నారా ప్రోటోకాల్ విషయంలో ఖండించిన వ్యక్తిని ప్రశ్నించే ధైర్యం మీకు లేదా....మీరు ఏదైనా అడగాలి అనుకుంటే ప్రోటోకాల్ విషయంపై ఖండిస్తూ ఈ వార్త కవర్ చేయమని జర్నలిస్టులను కోరిన వ్యక్తిని మీరు ప్రశ్నించాలి. అలాంటి వారిని పక్కన పెట్టి ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం సర్వీస్ పనిచేస్తున్న జర్నలిస్టులపై మీ రాజకీయ బుద్ధులు చూపడం సరైన పద్ధతి కాదన్నారు.ఇప్పటికైనా మీ తీరు మార్చుకొని అందర్నీ సమానంగా చూడాలన్నారు.

**కక్షపూరితంగానే జర్నలిస్టులపై పోలీసులకు ఫిర్యాదు**

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నించిన వారిపై పెడుతున్న అక్రమ కేసుల పట్ల నిరంతరం అధికార పార్టీకి వ్యతిరేకంగా వార్తలు రాసిన వారిని మాత్రమే వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ.. బెదిరింపులకు పాల్పడుతూ.. మండలంలో నేనే రాజు నేనే మంత్రి అన్నట్టు వ్యవహరిస్తున్నాడు కుల్కచర్ల మండలంలో కొనసాగుతున్న అక్రమ వ్యాపారాలపై వార్తలు రాయడమే కాకుండా సంబంధిత అధికారుల దృష్టికి తీసుపోవడం జరిగింది ఇట్టి విషయంపై వారు మా వాళ్ళు వారు ఆ దందా చేస్తే మీకేమవుతుంది మీకు ఏం అవసరం మీకే సంబంధం అంటూ కొన్ని సందర్భాల్లో జర్నలిస్టులను బెదిరించడం జరిగింది.ఇదే కాకుండా వాళ్లేంది యూట్యూబ్ ఛానల్ వాళ్ళు వాళ్ల నుండి జరిగేది ఏమీ లేదు మీరు వారికి భయపడవలసిన అవసరం లేదు దర్జాగా మీ అక్రమ వ్యాపారాలు మీరు కొనసాగించండి అంటూ వాళ్ళని ప్రోత్సహిస్తారా అన్నారు. అధికార మదంతో మీరు ఇలాగే జర్నలిస్టులపై దాడులకు పాల్పడుతూ అక్రమ కేసులు పెట్టి ఇస్తామంటే ఊరుకునేది లేదు అంటూ హెచ్చరించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు ప్రేమ కుమార్




**కూకట్ పల్లి, జూన్ 20 (ప్రజా జ్యోతి):** బాపట్ల జిల్లా, రేపల్లె మండలం, వడ్డి వారి పాలెం గ్రామం లోని సావిత్రి గణేష్ జిల్లా పాఠశాలలో జరిగిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో 43 సంవత్సరాల క్రితం అదే పాఠశాలలో తనతో పాటు చదివిన మిత్రులతో కలిసి ఆనాటి మధుర స్మృతులను తలుచుకొని ఆనందంతో కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి ముమ్మా రెడ్డి ప్రేమ కుమార్ ఆలింగనాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతు కీర్తి శేషులు మహానటి సావిత్రి గణేష్ ఈ పాఠశాలను కట్టించారని ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉద్యోగాలలో, వ్యాపారాలలో, రాజకీయాలలో మంచి విజయాలను సాధిస్తున్నారని, తాను ఈ పాఠశాలలో చదవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని అని అన్నారు. అనంతరం ఈ సంవత్సరం సావిత్రి పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తీర్ణులై 570 మార్కులకు కంటే ఎక్కువ వచ్చిన ప్రథమ, ధ్వితీయ, తృతీయ విద్యార్థులకు నగదు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## అనాధాశ్రమానికి రూ1 లక్ష అందజేసిన టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్




**కూకట్ పల్లి, జూన్ 20 (ప్రజా జ్యోతి) :** సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు సమాజాభివృద్ధికి చేయగలిగినంత కృషి చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పిలుపునిచ్చారు. మూసాపేట హెచ్చి రోడ్ లోని సాయి సేవా సంఘం ఆహ్వానం మేరకు అనాధ పిల్లల ఆశ్రమంలో శుక్రవారం జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటలు, కళలు, వివిధ నృత్యాల్లో తమ ప్రతిభ పాటవాలను అద్భుతంగా ప్రదర్శించారు. ఈ చిన్నారుల క్రమశిక్షణ అహుతులను విశేషంగా ఆకట్టుకుంది. సాయి సేవా సంఘం చిన్నారులను తీర్చిదిద్దుతున్న విధానాన్ని రమేష్ అభినందించారు. అనాధ పిల్లల పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ పరిస్థితులపై చెలించిన రమేష్ తనవంతుగా లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అప్పటికప్పుడే ప్రకటించారు. దీనిపై ఆశ్రమ నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. వారు రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘం ప్రతినిధులు ప్రదీప్, అరుణ, సుశీల, నాయకులు లక్ష్మయ్య, శివ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే అరేఖపూడి గాంధీ రాగం నాగేందర్ యాదవ్ శంకుస్థాపన



**శేరిలింగంపల్లి,జూన్ 20 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ సమగ్ర, సంతులిత, అభివృద్ధే తన ధ్యేయం అని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల హెచ్ఎఎల్ కాలనీలో హెచ్ఎండిఏ నిధులు ద్వారా రూ. 4 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పీఏసీ ఛైర్మన్ అరేఖపూడి గాంధీ తో కలిసి పాల్గొని శంకుస్థాపన చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం, కాలనీల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. ప్రతీ కాలనీలో మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తున్నామని అన్నారు.సంక్షేమం అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని,పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని, స్థానికవాసులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని, డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ ఏఈ క్రాంతికిరణ్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్,విష్ణువర్ధన్ రెడ్డి, గోపాల్ యాదవ్,హాల్ కాలనీ సొసైటీ ప్రెసిడెంట్ పరశు రామ్, జనరల్ సెక్రెటరీ సిద్దయ్య, శంకర్, నరేంద్ర, కిషోర్ సుబ్బారెడ్డి,లింగారెడ్డి, మల్లేష్ యాదవ్, పవన్, శశాంక్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారామే లక్ష్యం: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్ జూన్ 20(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, యాదవ సంఘ సభ్యులు మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో జరగబోయే శుభకార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు

## గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమం చేపట్టండి

**జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శులకు ఇన్చార్జ్ ఎంపీడీవో కిష్టయ్య సూచన**



**కేశంపేట జూన్ 20 ( ప్రజా జ్యోతి)** కేశంపేట మండల పరిధిలోని గ్రామాలలో వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని ఈనెల జూన్ 20 తారీకు నుండి 28 తారీకు వరకు గ్రామాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు గ్రామపంచాయతీ సిబ్బంది కి ఆదేశాలు జారీ చేశారు గ్రామాలలో వర్షాకాల సీజన్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులు చేపట్టాలని ఇంచార్జ్ ఎంపీడీవో కిష్టయ్య

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చింతకుంటపల్లి వేముల నర్వ పుట్టోనిగుడ్డ కాకునూరు 9 రేకుల లింగం ధన గ్రామాలలో రోడ్లకు ఇరువైపులా పిచ్చి మొక్కలను చెత్తను మురుగు కాల్వల నుండి. మురికిని తొలగించాలని వాటర్ పైప్ లైన్ లి కేజీలు లేకుండా చూసుకోవాలని అంగన్వాడి కేంద్రాల్లో కాలేజీ గ్రౌండ్లలో హాస్టల్లో ని పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉండే విధంగా చూడాలని ఆయన సూచించారు అదేవిధంగా గ్రామాలలో వీధి దీపాలు అన్ని పనిచేసే విధంగా చూడాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు ఇబ్బంది పాల్గొన్నారు

## సిప్లడైన్ బ్రాండ్ అంబాసిడర్‌గా నీనా గుప్తా

CiplaHealth

**హైదరాబాద్, జూన్ 20 (ప్రజా జ్యోతి):** కన్స్యూమర్ హెల్త్ కేర్ లో అగ్రగామి సంస్థ అయిన సిప్లా హెల్త్ తన తాజా క్యాంపెయిన్ సిప్లడైన్-ఆప్కా ఫాస్ట్ ఎయిడ్ ఎక్స్ పర్ట్ ను ప్రముఖ నటి నీనా గుప్తా బ్రాండ్ అంబాసిడర్ గా ప్రారంభించినట్లు సిప్లా హెల్త్ లిమిటెడ్ ఎండీ, సీఈఓ శివమ్ పురి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కోతలు, గాయాలు, కాలిన గాయాలు, అంటువ్యాధులకు భారతదేశం యొక్క నెం.1 నమ్మకమైన పరిష్కారంగా సిప్లడైన్ స్థానాన్ని ఈ ప్రచారం బలపరుస్తుందన్నారు. ఇది చాలా అవసరమైన సమయంలో వేగంగా ప్రభావవంతమైన వైద్యం అందిస్తుందన్నారు.

# కేంద్రీయ విద్యాలయంలో అడ్మిషన్లు ఇప్పిస్తానంటు ఘరానా మోసం..

**విద్యార్థుల తల్లిదండ్రుల వద్దనుండి 6.5 లక్షల రూపాయలు వసూలు....**




**సికింద్రాబాద్/ కంటోన్మెంట్. జూన్ 20( ప్రజా జ్యోతి):** కేంద్రీయ విద్యాలయంలో పలువురు విద్యార్థులకు వివిధ తరగతులలో సీట్లు ఇప్పిస్తామని లక్షల రూపాయలు వసూలు చేసిన ఘరానా మోసం బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.స్థానికంగా ఉన్న కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థులకు అడ్మిషన్లు ఇప్పిస్తానని ఉత్తర ఖండ కు చెందిన అమిత్ కుమార్ అనే వ్యక్తి పలువురు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి సుమారు 6లక్షల 50వేల రూపాయలు వసూలు చేసి పారిపోయాడు.స్రవంతి,ఉబేరా అనే మహిళలు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో ఈ ఘరానా మోసం వెలుగు చూసింది.కాగా నిందితుడు పాఠశాలలో పాఠశాల యాజమాన్యం అడ్మిషన్లు ఇచ్చినట్లుగా నకిలీ పత్రాలు సైతం విద్యార్థులు తల్లిదండ్రులకు అందజేసి వారిని నమ్మించాడు.తమ పిల్లలకు కేంద్రీయ విధానాలు సీటు వచ్చిందని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను తీసుకుని పాఠశాలకు వెళ్ళగా వారికి పెద్ద షాక్ తగిలింది.అసలు ఈ విద్యార్థులకు స్కూల్లో అడ్మిషన్లు ఇవ్వలేదని ప్రిన్సిపల్ చెప్పడంతో బాధితులు నిర్ఘాంతపోయారు.దీంతో తాము మోసపోయామని గ్రహించిన విద్యార్థుల తల్లిదండ్రులు బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

అయితే ఈ మోసంలో ఇంకా ఎవరెవరూ ఉన్నారని,అయితే పోలీసులు పూర్తిస్థాయిలో విచారిస్తే అన్ని విషయాలు బయటకు వస్తాయని బాధితులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.తమ పిల్లలను వేరే పాఠశాలలో చేర్పించేందుకు కూడా ప్రస్తుతం తమవద్ద డబ్బులు లేవని,తమకు న్యాయం చేయాలని తల్లిదండ్రులు కన్నీటి పర్యంతం అవుతున్నారు.అయితే పాఠశాలలో అడ్మిషన్ల విషయమై తన పేరుతో ఎవరో ఫోర్జరీ చేశారని సంబందిత ప్రిన్సిపల్ ఆరోపిస్తున్నారు.బాధితుల ఫిర్యాదు మేరకు బోయినపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

**బోయిన్ పల్లి సిఐ తిరుపతి రాజు వివరణ..**

స్థానిక కేంద్రీయ విద్యాలయంలో పలు తరగతులలో సీట్లు ఇప్పిస్తానని అమిత్ కుమార్ అనే వ్యక్తి మోసం చేసినట్లు బాధితులు ఫిర్యాదు చేశారు.సుమారు 10మంది బాధితులు నిందితునికి డబ్బులు ఇచ్చారని ఇచ్చారు.వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాము,వీలైనంత త్వరలో నిందితుడిని పట్టుకొని బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం.ఈ కేసు విషయంలో ఎస్ఐ శివశంకర్ దర్యాప్తు చేస్తున్నారు.అని బోయినపల్లి ఇన్స్పెక్టర్ తిరుపతి రాజు తెలిపారు

## రావులపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



**చేవెళ్ల జూన్ 20(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మాజీ సర్పంచ్ రామచంద్రయ్య గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్ ఆధ్వర్యంలో యశోద ఆసుపత్రి మలక్పేట్ డాక్టర్ శ్రావ్య సింధు రియో రెడ్డి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్య శిబిరంలో అన్ని రకాల వైద్య సేవలు అందించారు. ప్రజలకు వైద్య సేవలు నిర్వహించి ఉచిత మందులను పంపిణీ చేశారు. ప్రజలకు బ్లడ్ టెస్ట్ షుగర్ టెస్ట్ వివిధ రకాల టెస్టులు చేసి రిపోర్టులు అందజేశారు. గ్రామాలలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ సర్పంచ్ రామచంద్రయ్య గౌడ్ సూచించారు. ఈ వైద్య శిబిరంలో 133 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ నాగిరెడ్డి, ప్రకాష్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు కుమార్ కావలి సత్యనారాయణ హనుమంత్ రెడ్డి యాదయ్య వైద్యులు అశోక్ పంచాయతీ కార్యదర్శి లింగం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగం కేసులో పుప్పాలగూడ మాజీ సర్పంచ్ మహేశ్వరం సునీత అరెస్ట్

**సర్పంచిగా ఉన్న సమయంలో 2.02 కోట్ల నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపణ**

**రాజేంద్రనగర్ డివిజనల్ పంచాయతీ అధికారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు**


**రాజేంద్రనగర్, జూన్ 20 (ప్రజా జ్యోతి):** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని పుప్పాలగూడ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ మహేశ్వరం సునీత, సర్పంచ్ గా ఉన్న సమయంలో గ్రామపంచాయతీ 2.02 కోట్ల నిధులు దుర్వినియోగం చేశారని రాజేంద్రనగర్ డివిజన్ కు చెందిన డివిజనల్ పంచాయతీ అధికారి పుప్పాలగూడ మాజీ సర్పంచ్ మహేశ్వరం సునీత పై నార్సింగ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి నార్సింగి పోలీసులు శుక్రవారం మాజీ సర్పంచ్ అరెస్టు చేశారు.

నార్సింగి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పుప్పాలగూడ లో మాజీ సర్పంచ్ మహేశ్వరం సునీత సర్పంచ్ గా ఉన్న సమయంలో గ్రామపంచాయతీ నిధులు 2 కోట్ల 02 లక్షల 30 వేల 885 రూపాయలను దుర్వినియోగం చేశారని రాజేంద్రనగర్ డివిజన్ కు చెందిన డివిజనల్ పంచాయతీ అధికారి ఫిర్యాదు చేశారు ఫిర్యాదులో పంచాయతీ నిధులు పెద్ద మొత్తంలో వేరే దారులుగా మళ్లించాలని తెలిపారు.హైదరాబాద్ గ్రామపంచాయతీ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు దుర్వినియోగమైన నిధులు 23,68,618 రూపాయలను తిరిగి చెల్లించిన, ఇట్టి చర్య పబ్లిక్ సర్వెంట్ గా నమ్మకద్రోహం మరియు మోసానికి సంబంధించిన తెలంగాణ లోకాయుక్త ఆదేశాల మేరకు క్రైమ్ నెంబర్ 883/2025 లో 409,420 కింద క్రిమినల్ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. విచారణలో ట్రిబ్యునల్ ఉత్తర్వులు విచారణ నివేదికలు చాలాన్లు మరియు బాధితురాలు లిఖిత పత్రాలు వంటి పలు ఆధారాలు లభ్యమైనట్లు తెలిపారు. మాజీ సర్పంచ్ మహేశ్వరం సునీతను అరెస్టు చేసి రిమాండ్ తరలించారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో

# కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**మైలార్దేవుపల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్**




రాజేంద్రనగర్, జూన్ 20 (ప్రజా జ్యోతి) ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని మైలార్దేవుపల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎంతో సుఖసంతోషాలతో ఉన్నారని ఆయన అన్నారు. రైతుబంధు, రైతు బీమా, నిరంతర విద్యుత్ సరఫరా, వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పెన్షన్లు, నూతన రేషన్ కార్డులు, కేసీఆర్ కిట్టు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీద పద్దాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలు గాలికి వదిలేసి ప్రతిపక్ష పార్టీలపై ఆరోపణలు చేయడానికి సరిపోయారన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకి ఎదురుగా తప్పదన్నారు రానున్న ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఐదు డివిజన్లో ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయని ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో అపరిశుభ్రత వాతావరణం లో ప్రజలు అంటూ రోగాల బారిన పడుతున్నారని అన్నారు. ప్రజల సమస్యలపై అనేకమార్లు జిహెచ్ఎంసి అధికారులకు విన్నవించుకున్న ఫలితం శూన్యమన్నారు .మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలో టిఆర్ఎస్ పార్టీ ప్రజల సమస్యలపై ప్రజల పక్షాన ఉండి నిరంతరం పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ యూత్ అధ్యక్షుడు రఘు యాదవ్, నాయకులు రాఘవేంద్ర, సోమ శ్రీనివాస్ గుప్తా, రాజేష్ యాదవ్, సూర్యం, భూదేవి, అరుణ రెడ్డి, మైసిరెడ్డి, భగవాన్దాస్, భాస్కర్, చిరంజీవి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఈడి, బీఎస్ఎన్ఎల్ జిఎంను కలిసిన ఆలూరు బిజెపి నేతలు





చేవెళ్ల జూన్20(ప్రజా జ్యోతి): చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆదేశాల ఆలూరు గ్రామ బిజెపి నేతలు హైదరాబాద్ జోన్ ఆర్టీసీ ఈడి, బీఎస్ఎన్ఎల్ జిఎంలను కలిశారు.ఆలూరు స్టేజ వద్ద ఎక్స్ ప్రెస్ బస్సులు ఆపాలని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఇచ్చిన లెటర్ ను శుక్రవారం ఆర్టీసీ ఈడి కి అందజేశారు.ఈడి తక్షణమే స్పందించి ఆలూరు స్టేజి వద్ద ఎక్స్ ప్రెస్ బస్సులు ఆపేలా చర్యలు తీసుకొని పరిశీలించాలని రంగారెడ్డి ఆర్ఎం, హైదరాబాద్ ఆర్ఎం, మహబూబ్ నగర్ ఆర్ఎం లను ఆదేశించారు.అదే విధంగా ఆలూరు గ్రామంలో బిఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటు చేయాలని బిఎస్ఎన్ఎల్ జిఎంను కలిశారు. ఆయన తక్షణమే స్పందించి గ్రామంలో బిఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిజెపి నాయకులు కుమ్మరి కృష్ణ, కమ్మరి మోహన్, సారా వెంకటేష్, పులుమామిడి మల్లేష్ తదితరులున్నారు.

## యెన్కెపల్లి పేద రైతులకు అన్యాయం చేయకండి

**సామాజిక వేత్త సంఘం రమేష్**



మొయినాబాద్: జూన్ 20 (ప్రజా జ్యోతి ): మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి గ్రామస్తుల 99 ఎకరాల 14 గుంటల భూమి గోశాలకు కేటాయించే పంచాయతీ రోజు రోజుకు ముదురుతుంది. దిక్కులేక ప్రభుత్వ భూములలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న గ్రామస్థులకు ప్రభుత్వ నిర్ణయం గుదిబండగ మారింది ఈ తరుణంలో భూమి సాగు చేసుకునే భాధితులకు ప్రతిపక్ష పార్టీల నుండి ఆదరణ దక్కుతుంది అదేవిధంగా సామాజిక వేత్తల నుండి కూడా వారికి పూర్తి అభయం ఇస్తున్నారు. ఈ మేరకు స్థానిక గ్రామ సామాజిక వేత్త సంఘం రమేష్ బాధితులకు అండగా నిలుస్తున్నారు. ప్రభుత్వం యెన్కెపల్లి గ్రామంలో నిర్మించే గోశాలను పునారాలోచించాలని, అన్యాయంగా పేద రైతుల పొట్ట మీద కొట్టొద్దని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఎన్నో సంవత్సరాలుగా గ్రామ రైతులు ఆ పొలం పైననే జీవిస్తూ వారి జీవనలను సాగిస్తున్నారని, ఇప్పుడు వారి జీవితం మరియు జీవనం ప్రశ్నరతకంగా మిగిలిపోతుంది, అని దయచేసి గోశాలను వేరే స్థలానికి మార్చి మా గ్రామస్థుల ఆర్తనాథలకు న్యాయం చేయాలనీ ప్రభుత్వానికి సంగం రమేష్ వేడుకున్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



శామీర్ పేట్, జూన్ 20,(ప్రజాజ్యోతి): వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేని ఎంతో మంది నిరుపేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ పథకం ఒక వరంలా మారిందని మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కింద వర్తించని అనేక రోగాలకు సిఎం రిలీఫ్ ఫండ్, ఎల్ఓసీ ద్వారా వైద్యం చేయించుకోవచ్చన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం మజీద్ పూర్ కు చెందిన అబ్బగౌని ఆనంద్ గౌడ్ కు 31,000వేల రూపాయల చెక్కు ను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సరసం మోహన్ రెడ్డి, వంగ వెంకట్ రెడ్డి అబ్బగౌని శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జన్ శిక్షణ సంస్థన్ రంగా రెడ్డి జిల్లా ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం



శేరిలింగంపల్లి,జూన్ 20 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి లో ని తారానగర్ మహిళా భవన్ లో జన శిక్షణ సంస్థాన్ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో 40 మంది మహిళలకు ఉచితంగా టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ఈరోజు సంస్థ డైరెక్టర్ రామ మోహన్ ప్రారంభించారు.మహిళలంతా స్వయం కృషితో ఆర్థికంగా నిలదొక్కుకోవాలని మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో ప్రోగ్రామ్ ఆఫీసర్ స్వప్న,వార్డ్ మెంబెర్ కవిత,ట్రైనింగ్ ఇన్స్ట్రక్టర్ విజయ లక్ష్మి, పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ నగర్ లో పర్యటించిన కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ



సికింద్రాబాద్ / కంటోన్మెంట్ .జూన్ 20 (ప్రజా జ్యోతి) సికింద్రాబాద్ శ్రీనివాస్ నగర్ లో రోడ్డుకు అడ్డంగా పొడవైన చెట్టు కొమ్మలు అడ్డుగా ఉందని స్థానికులు కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ దృష్టికి తీసుకు వెళ్ళారు . ఈ క్రమంలో స్పందించిన ఆమె హార్టికల్చర్ శాఖ సమన్వయంతో చెట్టు కొమ్మలు తొలగించేలా చర్యలు తీసుకున్నారు. అనంతరం శుక్రవారం స్థానికులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శైలెందర్, రవీందర్ సాగర్,భాస్కర్,స్థానికులు తదితరులు పాల్గొన్నారు

## ముగిసిన రెవెన్యూ సదస్సులు

**రెవెన్యూ సదస్సులకు ప్రజల నుంచి మంచి స్పందన**

**చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య**

**19 దరఖాస్తుల స్వీకరణ**




**చేవెళ్ల జూన్ 20(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం మున్సిపల్ పరిధిలో భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు శుక్రవారం ముగిశాయి. గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. చివరి రోజు చేవెళ్ల మండల పరిధిలోని హస్తే పూర్, కిష్టాపూర్, మిర్జాగూడ, బస్తే పూర్ గ్రామాలలో చేవెళ్ల తాసిల్దార్ నయాబ్ తాసిల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించగా మొత్తం భూ సమస్యల దరఖాస్తులు 19 స్వీకరించామని తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దారు కృష్ణయ్య మాట్లాడుతూ... ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం రెవెన్యూ సదస్సులకు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది అన్నారు. చేవెళ్ల మండలం మున్సిపల్ పరిధిలో 1378 భూ సమస్యలకు సంబంధించినదరఖాస్తులను స్వీకరించామని తెలిపారు. స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రెవెన్యూ సర్వీసులకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## మొయినాబాద్ మున్సిపాలిటీ చుట్టూ తిరిగి తిరిగి బేజారు పడుతున్న సామాన్య ప్రజలు

**రేపు రండి, ఎల్లుండి రండి అని చెబుతారు కానీ ప్రజల సమస్యలు అసలు పట్టించుకోరు**

**మున్సిపాలిటీ ప్రజల ఆవేదన**




**మొయినాబాద్: జూన్ 20 (ప్రజా జ్యోతి ):** మొయినాబాద్ మున్సిపాలిటీ అధికారులు సక్రమంగా పనిచేయడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, మున్సిపాలిటీ చుట్టూ తిరిగి తిరిగి బేజారు పడుతున్న సామాన్య ప్రజల సమస్యలను అసలు పట్టించుకోవడం లేదని, జనన ధ్రువీకరణ పత్రాల కోసం, వెళ్లిన ప్రజలకి రేపు రండి, ఎల్లుండి రండి, అని కాలక్షేపన చేస్తున్న మున్సిపాలిటీ అధికారులు, అదే ఇంటి పన్ను ఒకరోజు ఆలస్యం అవుతే, ఇంటికి తాళం వేసిన మున్సిపల్ అధికారులు ఎక్కడ పోయారు ఇప్పుడు, రోజు ఉద్యోగం సెలవు పెట్టి మరి మున్సిపల్ ఆఫీసు చుట్టూ తిరుగుతున్న ప్రజలు, ఇప్పటికైనా ప్రజల సమస్యలు పట్టించుకోవాలని మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ మహ్మద్ ఖాజా మొయిజుద్దిన్ ప్రజలు కోరారు,

# జులై 1న అంగరంగ వైభవంగా బల్కం పేట్ ఎల్లమ్మ తల్లి కళ్యాణం

**బల్కంపేట్ ఎల్లమ్మ తల్లి కళ్యాణంకు సకల ఏర్పాట్లు**

**బల్కంపేట్ ఎల్లమ్మ తల్లి కల్యాణంలో సమస్యలు తలెత్తకుండా చూస్తాం**

**ఒక విఐపి పాస్ పై ఇద్దరికీ మాత్రమే ప్రవేశం**

**ఎల్లమ్మ తల్లి కళ్యాణం టికెట్ ధర 3000/-రూ...**

**ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ టికెట్ పై ఇద్దరికీ మాత్రమే ప్రవేశం**

**ఎల్లమ్మ తల్లి సంకల్ప పూజ ధర 1000/-రూ...**



**అమీర్ పేట్,జూన్20(ప్రజా జ్యోతి):** ఆషాడ శుద్ధ పంచమి జూన్ 30వ తేదీ సోమవారం నుండి జులై 2వ తేదీ బుధవారం వరకు బల్కం పేట్ ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవములు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నామని ఆలయ ఈఓ మహేందర్ గౌడ్ తెలిపారు. శుక్రవారం అయన కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఈఓ మాట్లాడుతూ జూన్ 30వ తేదీ సోమవారం గణపతి పూజ, పుణ్యాహవచనం,ఋత్విగ్వరణం,కలశస్థాపన,దేవతా హ్వానం,అంకురార్పణ, ఎదుర్కోళ్లు, జులై 1వ తేదీన ఆషాడ మొదటి మంగళవారం ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం, జులై 2వ తేదీన బుధవారం ఉదయం 9గ" మహాశాంతి చండి హొమం, సాయంత్రం 6గ" అమ్మవారి రధోత్సవం నిర్వహించబడునని తెలిపారు. కాగా ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో జరిగే బల్కంపేట్ ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం ను వీక్షించేందుకు అలాగే అమ్మవారిని దర్శించుకునేందుకు హైదరాబాద్ నుండే కాకుండా రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు పెద్ద ఎత్తున లక్షలాదిగా తరలివస్తారని పేర్కొన్నారు. ఎల్లమ్మ తల్లి కళ్యాణం తో పాటు భక్తుల సౌకర్యార్థం సకల ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. గతంలో భక్తులకు జరిగిన పలు అసౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని ఈసారి ప్రతి విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రభుత్వశాఖల అధికారుల సహాయసహకారాలతో అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని అన్నారు.

**ఎల్లమ్మ తల్లి కళ్యాణం టికెట్ : 3000/-రూ., సంకల్ప పూజ : 1000/-రూ..**

ప్రతి ఏటా ఎల్లమ్మ కళ్యాణం రోజున జారీ చేసే ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం టికెట్ ల ధరను ఈ యేడు 3000 రూపాయలుగా నిర్ణయిస్తూ, అట్టి టికెట్ లు 150 మాత్రమే జారీ చేయనున్నామని, ఒక కళ్యాణం టికెట్ పై ఇద్దరికి మాత్రమే కళ్యాణం లో పాల్గొనే అవకాశం ఉంటుందని అన్నారు. కాగా ఎల్లమ్మ కళ్యాణం లో టికెట్ కొనుగోలు చేసి పాల్గొనలేని వారికి కోసం ఈ సారి నూతనంగా ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ సంకల్ప పూజ విధానం ప్రవేశపెడుతున్నామని ఇట్టి టికెట్ ధర 1000 ఉంటుందని అన్నారు. ఈ టికెట్ ద్వారా కల్యాణ మహోత్సవంలో ప్రవేశం ఉండదని, కానీ ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం సమయంలో వారి వారి గోత్ర నామాలతో సంకల్ప పూజ నిర్వహించి అనంతరం ప్రసాదాలు అందజేస్తామని అన్నారు.

**ఒకే రకమైన పాసులు :**

ఎల్లమ్మ తల్లి కళ్యాణం రోజున అమ్మవారిని దర్శించుకునే నేపథ్యంలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా గత సమస్యలను దృష్టిలో పెట్టుకొని వివిధ రకాల పాసులు కాకుండా విఐపి (ఒకేరకమైన) పాసులను మాత్రమే జారీ చేస్తున్నామని అన్నారు. ఒక పాస్ పై ఇద్దరికీ మాత్రమే దర్శన ప్రవేశం ఉంటుందని అన్నారు. ఇట్టి విఐపి పాస్ దర్శన ప్రవేశం ఆలయం ప్రక్కన 60 ఫీట్ రోడ్ లో ఏర్పాటు చేయనున్నామని అన్నారు.

**అందుబాటులో ఎమర్జెన్సీ సర్వీస్లు:**

ముందస్తు జాగ్రత్తలో భాగంగా అందుబాటులో పలు ఎమర్జెన్సీ సర్వీస్ లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా హెల్త్ క్యాంపులు, ఫైర్ సర్వీస్లు, అంబులెన్స్ తో పాటు మొబైల్ టాయిలెట్స్ తదితర సర్వీస్ లు ఏర్పాటు చేయనున్నామన్నారు. అత్యవసరమైతే ఉపయోగంలో ఉండేలా ఎమర్జెన్సీ గేట్ లను సైతం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సాయిబాబా గౌడ్, సూపరిండెంట్ హైమావతి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# యెన్కెపల్లి రైతు బాధితులకు హామీలను అమలు చేయండి

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందచేసిన కాలే యాదయ్య**

**టి పి సి సి కాంగ్రెస్ నాయకులు షాబాద్ దర్శన్**



**మొయినాబాద్: జూన్ 20 (ప్రజా జ్యోతి )** ప్రభుత్వం గోశాలను మొయినాబాద్ మున్సిపాలిటీ యెన్కెపల్లి గ్రామానికి తరలిస్తున్న విషయం విధితమే కావున రైతులు నష్టపోకుండా ఉండడానికి స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య, రైతుల తరుపున పలు డిమాండ్ లను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి కి విజ్ఞప్తి చేసారు. యెన్కెపల్లి లో భూములను కోల్పోతున్న రైతులకు వెయ్యి గజాల భూమిని ఇవ్వాలని, అదే విధంగా గోశాల ఏర్పాటు చేసిన తరువాత వాటిలో పనికోసం భూనిర్వసితులకే అవకాశం కలిపించి వారికి ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని మరియు పలు విన్నపాలు చేసినట్టు సమాచారం. ప్రభుత్వం రైతుల పట్ల సానుకూలంగా ఉందని వారికికచ్చితంగా న్యాయం చేసే విధంగా తను కూడా ప్రయత్నాలు చేస్తునట్టు, అదే విధంగా ఈ విషయం పైన త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మరియు రెవిన్యూ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ ను కలుస్తానని వారికి రైతుల ఆవేదనను తెలియచేస్తానని, బాధితులు ధైర్యంగా ఉండాలని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి.పి.సి.సి నాయకులు షాబాద్ దర్శన్, శ్రీరామ్ నగర్ మాజీ ఎంపిటిసి పట్నం రామ్ రెడ్డి,యెన్కెపల్లి మాజీ సర్పంచ్ కొత్తపల్లి అమర్నాథ్ రెడ్డి, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కావలి రమేష్ ముదిరాజ్, కాలే శ్రీకాంత్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమ్మరి రాము, నారాయణపురం మహేందర్ ముదిరాజ్, ముదిగొండ ఈశ్వర్ యాదవ్, సత్యనారాయణ, ఆనిమోని సురేష్, రైతులు పాల్గొన్నారు.